www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 27 జనవరి 2024
5
ఏలూరు



మేఘా గ్యాస్ ఆధ్వర్యాన ర్యాలీ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

సహజ వాయువును వాడుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో మేఘా గ్యాస్ ఆధ్వర్యంలో ఆగిరిపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేఘా గ్యాస్ ప్రాజెక్ట్ మేనేజర్ రవికిరణ్ మాట్లాడుతూ ప్రజల్లో సహజ వాయువు వినియోగంపై అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టామన్నారు. గృహావసరాల గ్యాస్ కనెక్షన్ ధర రూ.6800 నుంచి రూ.తగ్గించామని, సురక్షితమైన సహజ వాయువు వినియోగించాలని కోరారు. కార్యక్రమంలో మేఘా గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆగిరిపల్లిలో అవగాహన ర్యాలీ




భిన్నత్వంలో ఏకత్వం.. మన గొప్పతనం

- జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్
- ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
- ఉత్తమ సేవలకు అవార్డులు అందజేత


సెల్యూట్ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ఏలూరు

భిన్నత్వంలో ఏకత్వం మన దేశం గొప్పదనమని, ఆ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ దేశాభివృద్ధి, దేశ శ్రేయస్సు కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకల్లో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, జిల్లా జడ్జి సి.పురుషోత్తంకుమార్, జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణితోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. ప్రభుత్వం రైతు సంక్షేమం, విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో రూ.500 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభించుకున్నామని, ప్రభుత్వాసుపత్రి ఆధునికీకరణ పనులు చేపట్టామని చెప్పారు. నూజివీడులో మామిడి రైతుల సంక్షేమం కోసం రూ.275 కోట్ల వ్యయంతో మామిడి పల్ప్ యూనిట్, ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ప్రక్రియ జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ రైతుభరోసా, పిఎం కిసాన్ పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్షా 98 వేల రైతు కుటుంబాలకు రూ.197 కోట్లు రైతుల ఖాతాలకు నేరుగా జమ చేశారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ 34,390 మంది కౌలు రైతులకు పంట సాగుహక్కు పత్రాలను అందించి, రూ.134 కోట్లు రుణాలను అందించామని తెలిపారు. వైఎస్ఆర్ యంత్ర సేవల పథకం కింద రూ.15 కోట్ల రాయితీతో 444 సిహెచ్‌సి గ్రూపులకు ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లను అందించామన్నారు. ఆయిల్‌పామ్, కోకో సాగులో మన జిల్లా దేశంలోనే ప్రథమస్థానంలో ఉందన్నారు. బిందు, తుంపర సాగుకు ఇప్పటి వరకూ 3,544 మంది రైతులకు రూ.26 కోట్లు అందించామన్నారు. పశుసంవర్థక శాఖ ద్వారా రూ.18.30 లక్షల పశువులకు నట్టల నివారణ మందులు, 34 లక్షల పశువులకు రోగ నిరోధక టీకాలు వేశారన్నారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో రోజుకు 18 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.263 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలకు 1064 భవనాలను రూ.334 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.456 కోట్లతో 1784 పనులు చేపట్టామని, 4.07 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. జిల్లాలోని 708 గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా ప్రకటించామన్నారు. పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం ద్వారా 81,166 మంది నిరుపేదలకు ఇళ్ల స్థల పట్టాలు అందించామన్నారు. 98,874 ఇళ్లను నిరుపేదలకు రూ.1780 కోట్ల ప్రాజెక్ట్ విలువతో మంజూరు చేశామని, వీటిలో 29 వేల గృహాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని తెలిపారు. అమ్మఒడి కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్షా 73 వేల మంది తల్లుల ఖాతాలో రూ.259 కోట్లు జమ చేశామని, 878 పాఠశాలల్లో రూ.130 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. గ్రామీణ ఉపాధి హామీ హామీ కింద జిల్లాలో కోటీ 19 లక్షల పనిదినాలు కల్పించి రూ.297 కోట్లు వేతనాలుగా చెల్లించామన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ.1790 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలుగా మంజూరు చేశామన్నారు. అటవీ హక్కుల చట్టం కింద ఇంతవరకు 2,686 మందికి వ్యక్తిగత ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు, 366 మందికి డికెటి పట్టాలు, 168 మందికి సామజిక పట్టాలు అందించామన్నారు. సింగల్ విండో విధానంలో 273 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామన్నారు. జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ఇంతవరకు 44,946 ఫిర్యాదులు నమోదవ్వగా 43,970 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, మొబైల్ కోర్టు జడ్జి పర్వీజ్, ట్రెయినీ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్ర దామా, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, ఎఎస్‌పి భాస్కర్, సెబ్ జాయింట్ డైరెక్టర్ నక్కా సూర్యచంద్రరావు, ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలీ, డిఎస్ఒ ఎస్.సూర్యనారాయణరాజు, పద్మశ్రీ అవార్డుగ్రహీత ఎ.నాగేశ్వరరావు, ఇడా ఛైర్మన్ బొద్దాని శ్రీనివాస్ పాల్గొన్నారు.


విద్యార్థుల ప్రదర్శనలు




నృత్య ప్రదర్శన

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమాల్లో తొలుత ఏలూరులోని అక్షర పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'యుగయుగాల చరిత మనది' అంటూ దేశ సమైక్యతపై ప్రదర్శించిన కార్యక్రమం ఆకట్టుకుంది. సెయింట్ థెరెస్సా బాలికల హైస్కూల్‌కు చెందిన 200 మంది విద్యార్థులతో 'చంద్రునిపై జెండా ఎగరాలి' అనే దేశభక్తి గీతంతో ప్రదర్శించిన నృత్యం అలరించింది. కొయ్యలగూడెం మండలం పరింపూడి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు 'హే వతన్.. మేరీ వతన్' అంటూ ప్రదర్శించిన కార్యక్రమం ఆకట్టుకుంది. భీమడోలు మండలం అన్నేవారిగూడెం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'ఒకటే జననం... ఒకటే మరణం' ఆకట్టుకుంది. కుక్కునూరు, వేలేరుపాడుల్లోని కెజిబివి పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సంప్రదాయ గిరిజన నృత్యం అలరించింది. గోపన్నపాలెంలోని వ్యాయామ కళాశాల విద్యార్థులు జయహో అంటూ ప్రదర్శించిన విన్యాసాలు అబ్బురపరిచాయి. వీటిలో గోపన్నపాలెం వ్యాయమ కళాశాల వారు ప్రదర్శించిన కార్యక్రమానికి మొదటి బహుమతిగా రూ.15 వేలు, సెయింట్ థెరెస్సా విద్యార్థినుల ప్రదర్శనకు రెండో బహుమతిగా రూ.10 వేలు, కుక్కునూరు, వేలేరుపాడు కెజిబివి పాఠశాల విద్యార్థినుల ప్రదర్శనకు మూడో బహుమతి రూ.5 వేలు, అక్షర పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు కన్సోలేషన్ బహుమతి లభించాయి. ఆయా బృందాలకు మెమొంటోలను కలెక్టర్, ఎస్‌పి అందించారు.

ఆకట్టుకున్న స్టాల్స్

వివిధ ప్రభుత్వ స్టాల్స్‌ను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా జడ్జి సి.పురుషోత్తమకుమార్, జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి, ఈడ ఛైర్మన్ బొద్దాని శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ట్రెయినీ ఉప కలెక్టర్ టి.శ్రీపూజ, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, ఏలూరు ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలీ సందర్శించారు. ఆయా స్టాల్స్‌లో ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో స్త్రీ నిధి కింద 22,300 మంది సభ్యులకు రూ.154.82 కోట్ల రుణాలు అందజేశారు. ఉన్నతి కింద 930 మంది సభ్యులకు రూ.4.96 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. తొలుత జాతీయ బాలికా వారోత్సవాల్లో భాగంగా సేవ్ గర్ల్ పేరిట ఏర్పాటు చేసిన బోర్డుపై అధికారులు, ప్రముఖులంతా సంతకాలు చేశారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

ఏలూరు అర్బన్: రిపబ్లిక్ డే వేడుకల్లో వివిధ శాఖల శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. గృహ నిర్మాణ శాఖ జగనన్న ఇళ్ల నమూనాతో ప్రదర్శించిన శకటం, జిల్లా నీటి యాజమాన్య శాఖ ఉపాధి కూలీలతో చేసిన ప్రదర్శన, వివిధ పథకాలు, పెన్షన్లు ప్రతిబింబించేలా డిఆర్‌డిఎ శకటం, డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రదర్శించిన వ్యవసాయ శాఖ శకటం, ఆక్వా ల్యాబ్, మార్కెటింగ్‌తోపాటు ఇరిగేషన్ చెరువుల్లో చేప పిల్లలను వదలటం వంటివి ప్రతిబింబించేలా రూపొందించిన మత్స్య శాఖ శకటం ఆకట్టుకున్నాయి. ఏలూరు నగరపాలక సంస్థ ప్రదర్శించిన శకటం, డిజిటల్ క్లాస్ రూమ్, విద్యార్థుల చేతుల్లో ట్యాబ్‌లతో విద్యాశాఖ శకటం బాగున్నాయి.



ఆకట్టుకున్న విద్యాశాఖ శకటం


ర్యాలీ అగ్రభాగాన నేతలు

ఏలూరులో కదంతొక్కిన రైతులు, కార్మికులు

- బిజెపి ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై భారీ ర్యాలీ
- రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- నాలుగు లేబర్ కోడ్‌లు, భూహక్కుల చట్టం రద్దు చేయాలి
- సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక నేతల డిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం ఏలూరులో రైతులు, కార్మికులు కదంతొక్కారు. మోడీ ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్రాక్టర్లు, బైకులతో ర్యాలీ నిర్వహించారు. ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభమైన ట్రాక్టర్ల ర్యాలీ జ్యూట్‌మిల్లు, ఓవర్‌బ్రిడ్జి మీదుగా ఫైర్ స్టేషన్ సెంటర్ గుండా జిల్లా పరిషత్ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు పి.సోమశేఖర్, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు ధర్ముల సురేష్, బికెఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఎఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.భాషా తదితరులు మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా మోడీ ప్రభుత్వం లిఖితపూర్వకంగా రైతాంగానికి ఇచ్చిన ఏఒక్క హామీ కూడా అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు. వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధరలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తేవాల్సిన అవసరం ఉందన్నారు. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించే వరకు ఉద్యమం ఆగదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రూ.25 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన మోడీ ప్రభుత్వం రైతు రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. కేరళ తరహాలో రుణ విమోచన చట్టం తేవాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఉపాధి హామీ కింద సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించి రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూయాజమాన్య హక్కుల చట్టం రద్దు చేయాలని కోరారు. కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు రద్దు చేయాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించవద్దన్నారు. అటవీ హక్కుల చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలని, ఆదివాసీల హక్కులను కాపాడాలని కోరారు. కార్మిక, కర్షక ఐక్యతతో రానున్న ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు, కౌలు రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, వివిధ ప్రజాసంఘాల నాయకులు పోరండ్ల శ్రీనివాసరావు, రాయంకుల లక్ష్మణరావు, వెట్టి సుబ్బన్న, బి.సోమయ్య, రెడ్డి శ్రీనివాస డాంగే, డి.ప్రభాకర్, ఎం.కృష్ణచైతన్య, పుప్పాల కన్నబాబు, ఎ.అప్పలరాజు, బి.శ్రీనివాసరావు, టి.బాబు, యు.హేమశంకర్, వి.సాయిబాబా, బి.జగన్నాథం, పి.కిషోర్, జె.గోపి, జాన్, గన్ను వెంకట్రావు, దొంత కృష్ణ, కట్టా భాస్కరరావు, వి.శ్రీరామచంద్రమూర్తి, కె.రాఘవ, బాబురావు, ఎం.క్రాంతి, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ట్రాక్టర్లు

పనులు నాణ్యతతో చేపట్టాలి

- ఎంఎల్‌ఎ వాసుబాబు
- చేబ్రోలు-దూబచర్ల రోడ్డు ఆధునికీకరణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఉంగుటూరు

చేబ్రోలు-దేవులపల్లి ఆర్అండ్‌బి రోడ్డులో చేబ్రోలు నుంచి దూబచర్ల వరకు రూ.3.50 కోట్లతో మరమ్మతులు, కొత్త లేయర్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం చేబ్రోలులో తారు లేయర్ నిర్మాణ పనులను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. దీంతో గుంతలు, గతుకుల రోడ్డుకు ఇన్నాళ్లకు మోక్షం కలుగుతోందని ఆయా గ్రామాల వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ మరడ మంగారావు, మాజీ ఎఎంసి ఛైర్మన్ రమావతి, సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు విష్ణుమూర్తి, నాయకులు పుప్పాల గోపీ, మలకలపల్లి నాగు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పనులు ప్రారంభించి పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ

మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

నూజివీడు కమిషనర్‌గా హేమమాలిని

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు మున్సిపల్ కమిషనర్ అబ్దుల్‌రషీద్ బదిలీ అయ్యారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన అద్దంకి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. మంగళగిరి మున్సిపల్ కమిషనర్ హేమమాలిని నూజివీడు కమిషనర్‌గా నియమితులయ్యారు.

చింతలపూడి కమిషనర్‌గా అనూష

చింతలపూడి : సాధారణ బదిలీల్లో భాగంగా చింతలపూడి నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ ఎన్.రాంబాబు రాజంపేటకు బదిలీ అయ్యారు. చింతలపూడి నగర పంచాయతీ నూతన మున్సిపల్ కమిషనర్‌గా కె.అనూష నియమితులయ్యారు. ఈమె తెనాలిలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసి ఎన్నికల బదిలీల్లో భాగంగా చింతలపూడి బదిలీ అయ్యారు.

ఏలూరు అదనపు కమిషనర్‌గా చంద్రయ్య

ఏలూరు టౌన్: ఏలూరు కార్పొరేషన్ అదనపు కమిషనర్ సిహెచ్‌వివిఎస్.బాపిరాజు బదిలీ అయ్యారు. ఆయనను మచిలీపట్నం అదనపు కమిషనర్‌గా నియమిస్తూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. మచిలీపట్నం కమిషనర్ జి.చంద్రయ్య ఏలూరు కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా నియమితులయ్యారు.

హై టీ.. హై జోష్



కుమారునితో కలిసి కలెక్టర్ సందడి



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, పక్కనే జెసి, ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు

రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన 'హై టీ' కార్యక్రమం అధికారుల్లో జోష్ నింపింది. జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కలెక్టర్ దంపతులు ప్రసన్న వెంకటేష్, డాక్టర్ మానస వారిని సాదరంగా ఆహ్వానించారు. జిల్లా జడ్జి సి.పురుషోత్తమకుమార్, డిఐజి అశోక్‌కుమార్, ఫస్ట్ ఎడిజె జి.రామ్‌కుమార్, ఎస్‌పి డి.మేరీప్రశాంతి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఎఫ్ఒ రవీంద్రధామ, ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ టి.శ్రీపూజ, సెబ్ జాయింట్ డైరెక్టర్ ఎన్.సూర్యచంద్రరావు, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ, పలువురు న్యాయమూర్తులు, జిల్లా ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య కార్యక్రమాలు, పాటల పోటీలు, క్విజ్, అధికారుల దంపతులతో సరదాగా నిర్వహించిన కార్యక్రమాలు ఉల్లాసపర్చాయి. కార్యక్రమం ఆద్యంతం అధికారుల్లో జోష్ నింపింది. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు.

పులి సంచారంతో భయాందోళనలు

కొయ్యలగూడెం: మండలంలోని దిప్పకాయలపాడు, మంగదేవిపేట, కన్నాపురం, కొంపల్లి గ్రామాల్లో పులి సంచరిస్తుందనే ప్రచారం ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. దీనిపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కృష్ణకుమారి మాట్లాడుతూ పులి పాద ముద్రలు పరిశీలించామని, పులి సంచరిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. కొంపల్లి తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, పులి సంచారంపై ఎటువంటి ఆనవాళ్లు దొరికినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. అటవీ ప్రాంతంలో ఒంటరిగా తిరగొద్దని సూచించారు.

1న ఏలూరులో వైసిపి శ్రేణులతో సిఎం సమావేశం



ప్రజాశక్తి - ఏలూరు

ఎన్నికలకు సమాయత్తంలో భాగంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల వైసిపి విస్తృత సమావేశం ఫిబ్రవరి ఒకటో తేదీన ఏలూరులో జరగనుందని ఆ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌ఎ ఆళ్ల నాని తెలిపారు. ఈ నెల 30న ఈ సమావేశం జరగాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాల వల్ల ఫిబ్రవరి ఒకటో తేదీకి వాయిదా పడినట్లు నాని తెలిపారు. ఏలూరు శివార్లలోని ఆశ్రం కళాశాల సమీపంలో ఈ సమావేశం జరగనుందని చెప్పారు.

1న సిఎం సభను విజయవంతం చేయాలి: డిఎన్‌ఆర్

ముదినేపల్లి: ఈ నెల 30న ఏలూరులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని ఎంఎల్‌ఎ డి.నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని సింగరాయపాలెం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కల్యాణ వేదికలో శుక్రవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో ఎంఎల్‌ఎతోపాటు ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ డిఎన్‌ఆర్ మాట్లాడారు. జగన్ వెంట నడవడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తూ 'సిద్ధం' అనే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, నేత సయ్యపురాజు గుర్రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపిలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ, వైసిపి మండల అధ్యక్షులు మొట్రు ఏసుబాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శీలం రామకృష్ణ, బిసి నాయకులు కోమటి విష్ణువర్ధన్, మాజీ ఎఎంసి ఛైర్మన్ బొర్రా శేషుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ బత్తిన కిషోర్, చేవూరు సర్పంచి వల్లభనేని లక్ష్మి, బోయిన రామరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు


ముదినేపల్లి: మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు

వైద్య శిబిరాల ఏర్పాటు సంతోషకరం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రెడ్‌క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థతో కలిసి అయోక ఫార్మాసిటికల్స్ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని, వ్యాపారంతో పాటు కొంత సమాజ సేవకు వినియోగించాలనే ఉద్దేశంతో ఉచితంగా మందులను పంపిణీ చేయడం గొప్ప విషయం అని జ్యుడిషియల్ మెంబర్, ఎన్‌సిఎల్‌టి ముంబై బెంచ్ వేములపల్లి కిషోర్ అన్నారు. ముంబైకు చెందిన అయోక ఫార్మాసిటికల్స్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కలపర్రు ఎంపిపి స్కూల్‌లో, హనుమాన్ జంక్షన్ ద్వారకా రియల్ ఎస్టేట్‌లో మెగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ వైద్య శిబిరాల నిర్వహణకు కమిటీ సభ్యులతో పాటు, అయోక ఫార్మా సిటికల్స్, ముంబై ఎమ్‌డీ ప్రహ్లాద్ సతి మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుధ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ సిఎండి రామా కోటేశ్వరరావు, అయోక ఫార్మా సిటికల్స్, ఎమ్‌డీ ప్రహ్లాద్ సతి పాల్గొన్నారు.

చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం పట్ల హర్షం

చింతలపూడి : 1955, ఆగస్ట్ 22న మొగల్తూరు గ్రామంలో జన్మించి, 1978లో తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి, స్వయంకృషితో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ.. ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి అని మెగా ఫ్యాన్స్ జిల్లా అధికార ప్రతినిధి తూము విజయ్ కుమార్, చింతలపూడి మండల గౌరవ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు అన్నారు. చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు రావటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. 46 సంవత్సరాల సినీ జీవితంలో ఎన్నో మైలు రాళ్లను చేరుకొని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి 3 సార్లు నంది అవార్డులు, 9 సార్లు ఫిలింఫేర్ అవార్డులు, 2006లో పద్మభూషణ్, 2016లో రఘుపతి వెంకయ్య పురస్కారం వంటి మరెన్నో అవార్డులను తమ సొంతం చేసుకొన్న వ్యక్తి అని కొనియాడారు. మెగా ఫ్యాన్ మండల అధ్యక్షులు కొప్పుల సుబ్బారావు, ఉపాధ్యక్షులు చెపూరి రమేష్, దుక్కిపాటి మోషే, ప్రధాన కార్యదర్శి రావిపాటి సూర్య, కోశాధికారి నారపాము యేసుబాబు, కార్యదర్శి కుమార్, సంయుక్త కార్యదర్శి కొడుదుల శరత్, ప్రచార కార్యదర్శులు కనకం నాగబాబు, వందెల యోబు, దథి సూర్య నాగరాజు శుభాకాంక్షలు తెలియజేశారు.

సంస్థ కృషి అభినందనీయం : ఎంఎల్ఎ

కైకలూరు : పారిశుధ్య కార్మికుల జీవితాల్లో పెనుమార్పు సాధించిన నవయాన్-హ్యూమన్ రైట్స్ ఇనిషియేటివ్ సంస్థ కృషి ఎందరికో ఆదర్శనీయమని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు తెలిపారు. 75వ గణతంత్ర దినోత్సవం, జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆటపాక పంచాయతీ శానిటరీ కార్మికులకు ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎంతో కాలానికి వీరు మొదటిసారి ఓటు వేయబోతున్నారనీ, రేషన్ బియ్యం తీసుకుని, శాస్వత నివాసంతో అందరితో సమానంగా అన్ని రకాల ప్రభుత్వ పథకాలు అందుకోబోతున్నారని చెప్పారు. మానవ హక్కులకు నోచుకోని అట్టడుగు వర్గాలకు సమాన అవకాశాలు కల్పించిన సంస్థ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు విజయ్ వంగలపూడి, అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధీర్ రాయినూతల, ఎంపిపి అడివి కృష్ణ, జహీర్, వినయ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు కృషి చేయాలి

కొయ్యలగూడెం : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గోదావరి డెల్టా సిస్టమ్ ఇంజనీర్ రేవు సతీష్ కుమార్ అన్నారు. కొయ్యలగూడెం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సతీష్ కుమార్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు, చట్టాలను విద్యార్థి దశ నుంచి తెలుసుకోవాలని తెలిపారు.

జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పోలవరం ఇన్‌ఛార్జి చిర్రి బాలరాజు

పోలవరం : త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జన సైనికులు సంసిద్ధమై ఉండాలని, పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిర్రి బాలరాజు తెలిపారు. శుక్రవారం నియోజకవర్గంలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. పోలవరం మండలంలో పర్యటించిన బాలరాజు జనసేన కార్యాలయంలో మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసైనికులకు రానున్న ఎన్నికల్లో తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణ ప్రణాళికల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : జనసేన బలోపేతానికి కృషి చేయాలని నియోజవర్గ ఇన్‌ఛార్జి చిర్రి బాలరాజు తెలిపారు. మండలకేంద్రంలో జనసేన కార్యాలయం వద్ద శుక్రవారం మండల, గ్రామ కమిటీ, క్రియాశీలక వాలంటీర్లు, పార్టీ యాక్టివిస్టుల సమావేశం జరిపారు. బాలరాజు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

చిత్రలేఖనం పోటీల్లో జెడ్‌పి విద్యార్థుల ప్రతిభ



బహుమతి అందుకుంటున్న విద్యార్థి

ఏలూరు : జాతీయ 14వ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'చిత్రలేఖనం', 'ఎలక్ట్యుషన్' పోటీల్లో శనివారపు పేట జెడ్‌పి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో చిత్రలేఖనంలో సి హెచ్.యతికిరమి 7వ తరగతి విద్యార్థికి ద్వితీయ బహుమతి, లక్ష్మీపూజ 9వ తరగతికి ఎలక్ట్యుషన్‌లో ప్రథమ బహుమతి లభించింది. వీరు కలెక్టరేట్‌లోని గోదావరి మీటింగ్ హాల్‌లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా సర్టిఫికెట్, మెమొంటోలు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన చిత్రలేఖనం ఉపాధ్యాయుడు ఎమ్‌డి.ఇర్షాద్ అహ్మద్, ఎమ్.జయసుధను హెచ్‌ఎం ప్రకాష్‌రావు, ఫస్ట్ అసిస్టెంట కె.రాజ్‌కుమార్ అభినందించారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

టి.నరసాపురం : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని తిరుమలదేవిపేట పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్‌సి కాలనీలో టిడిపి ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వడ్డే శ్రీను, తోట నాయుడు సురేష్ పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

కొయ్యలగూడెం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొయ్యలగూడెం గ్రామ శివారు జంగారెడ్డిగూడెం రోడ్డులోని రోటరీ కల్పవృక్ష వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పోలవరం నియోజకవర్గ టిడిపి నాయకులు మొడియం సూర్యచంద్రరావు అన్న సమారాధన నిర్వహించారు. ఆయన చేస్తున్న పలు సేవలను పలువురు నెమరు వేసుకుంటూ సూర్యచంద్రరావును అభినందించారు.

పామాయిల్ సాగులో సస్య రక్షణ చర్యలు పాటించాలి

టి.నరసాపురం : పామాయిల్ సాగులో రైతులు సస్య రక్షణ చర్యలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సాలిడెరా డాడ్ ఎన్‌జిఒ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ హమాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని బొర్రంపాలెంలో పామాయిల్ సాగు రైతులకు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్ సాగులో రైతులకు అవసరం అయిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాకుడు అనందరావు, రైతులు గండబోయిన వెంకట్రావు పాల్గొన్నారు.


రూరల్ ఎస్ఐ బదిలీ

నూజివీడు రూరల్: పట్టణంలోని రూరల్ ఎస్ఐ తలారి రామకృష్ణ కైకలూరు రూరల్‌కి బదిలీ అయ్యారు. జంగారెడ్డిగూడెం నుంచి నూజివీడు రూరల్‌కు ఆర్.మల్లికార్జున రెడ్డి బదిలీ అయ్యారు.

తెలంగాణ మద్యం పట్టివేత

జీలుగుమిల్లి : ద్విచక్ర వాహనంపై అక్రమంగా తెలంగాణ నుంచి మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ కె.నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని తాటియాకులగూడెం సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా తెలంగాణ నుంచి ఆంధ్రకు ద్విచక్ర వాహనంపై 10 మద్యం బాటిళ్లతో వస్తుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. పట్టుకున్న మద్యంతో పాటు ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఏలూరులోని జిల్లా పౌర సంబంధాధికారి కార్యాలయంలో

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

గిరిజనుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఐటిడిఎ పిఒ ఎం.సూర్య తేజ అన్నారు. మండలంలోని కెఆర్ పురంలో శుక్రవారం నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఐటిడిఎ పిఒ సూర్యతేజ జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు, సిబ్బందికి సర్టిఫికెట్లను సూర్య తేజ అందజేశారు. పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముసునూరు : మండలంలోని 16 గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.రాణి జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి డాక్టర్ ప్రతాప్, ఎంపిపి కొండా దుర్గాభవానీ వెంకట్రావ్, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, ఎంపిటిసిలు సూర్యదేవర నాగమంజుల శ్రీనివాసరావు, తోట రమాదేవి, చిలి లక్ష్మి, ఇఒపిఆర్‌డి బి.ఎ.సత్యనారాయణ, ఆఫీస్ ఎఒ కూచిపూడి సాయిరాము, సీనియర్ అసిస్టెంట్ ఎస్.శ్రీనివాసరావు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఏలూరు : 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌లకు నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశసమగ్రతా, సమైఖ్యతలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ పాల్గొన్నారు.

ఏలూరులోని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాధికారి ఆర్‌విఎస్.రామచంద్రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ పిఆర్ఒ సిహెచ్.దుర్గాప్రసాద్, ఎవి.సూపెర్‌వైజర్ సిహెచ్.రాంబాబు, కె.ధనుంజయరాజు పాల్గొన్నారు.

ఏలూరు టౌన్ : మహనీయుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని, వారు చూపించిన మార్గంలో పయనించాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఏలూరు కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో పాటు కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేసి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్ బాబు, కార్పొరేటర్లు విజయనిర్మల పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోడానికి అందరూ కృషి చేయాలని ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు పి.ఆదిశేషు తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక అశోక్ నగర్‌లోని కెపిడిటి హైస్కూల్‌లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఆదిశేషు 'పాడుదమా స్వేచ్ఛా గీతం అను దేశభక్తి గీతాన్ని ఆలాపించారు.

ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ, ఏలూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయం వద్ద 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇడా ఛైర్మన్ బొద్దాని శ్రీనివాస్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు.. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షులు రాజధాని రామ్మోహన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కొయ్యలగూడెం : మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం టిడిపి పోలవరం నియోజవర్గ కన్వీనర్ శ్రీనివాస్ నిర్వహణలో జరిగింది. తొలుత కొయ్యలగూడెం మెయిన్ సెంటర్‌లో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో భారతీయులను గాంధీ ఒక తాటిపైకి తెచ్చారని కొనియాడారు.. మండలంలోని పొంగుటూరు పంచాయతీ వద్ద 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ ప్రథమ పౌరుడు పసుపులేటి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

జాతీయ జెండా ఆవిష్కరణలో అపశృతి

కొయ్యలగూడెం మండలంలోని బొడిగూడెం గ్రామంలోని సచివాలయం ప్రాంగణంలో రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా ఎగర వేసిన జాతీయ జెండా ఆవిష్కరణలో అపశృతి నెలకొంది. సర్పంచి జెండాను తిరగేసి ఎగురేశారు. వెంటనే సిబ్బంది పొరపాటును గమనించి దాన్ని సరిచేశారు. ఈలోపు ఆ ఫోటో బయటకు రావడంతో నెటిజన్లు విమర్శిస్తున్నారు.

చాట్రాయి : భారత రాజ్యాంగ వ్యవస్థను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించారని మండలంలోని పోలవరం పిఎసిఎస్ అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు బాబ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, గొల్లమందల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి లంక నిర్మల, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రంగారావు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కెసిహెచ్.స్వామి, సచివాలయంలో సర్పంచి దామెర ఉష జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఆగిరిపల్లి : 75వ గణంతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఆగిరిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చంటిబాబు, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి అనూష, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఉదయభాస్కరరావు, జడ్‌పిహెచ్ స్కూల్‌లో హెచ్‌ఎం.పుష్పలత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

జీలుగుమిల్లి : మండలవ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుందర్‌సింగ్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కెఆర్ఎస్.కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో పాఠశాలలో హెచ్‌ఎమ్.చంద్రావతి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోర్స పోసమ్మ, జెడ్‌పిటిసి వసంతరావు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నూజివీడులో ఆయా రాజకీయ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఎంఎల్ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు, టిడిపి నూజివీడు నియోజకవర్గం ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్, పిజి సెంటర్ ప్రిన్సిపల్ ఎం.బసవేశ్వరరావు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

టి.నరసాపురం : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టి.నరసాపురం సాయి సూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో జాతీయ నాయకులుగా వస్త్రాలు ధరించి అలరించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జెవి.సుబ్బారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ మంగా కుమారి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ బి.సురేంద్ర కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి జె.కల్పనా రాణి జెండా ఆవిష్కరించారు.



టి.నరసాపురంలో జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

మండవల్లి : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, గాంధీ ఆశ్రమంలో మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం దేశం ఈవిధంగా ఉందంటే అది కేవలం ఆనాటి దేశ నాయకులు, మహాత్ముల త్యాగఫలమేనని అన్నారు.

పోలవరం : 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి రత్నరాజు, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి.సుమతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పవన్ కుమార్, ప్రభుత్వ పాఠశాలలో ఎంఇఒ చూడామణి, సచివాలయాలు, సొసైటీల వద్ద, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుంకర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఉంగుటూరు : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి విద్యార్థుల విన్యాసాలు వీక్షకులను అబ్బురపరిచాయి. పేరేడ్ గ్రౌండ్‌లో పోలీసు కవాతు మాదిరిగా విద్యార్థులు సంగీతానికి అనుగుణంగా చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎన్‌సిసి శిక్షకులు జి.గవరయ్య పర్యవేక్షణ చేశారు. ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తదల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కలిదిండి : స్థానిక శ్రీసుగుణ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో 75వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ కారి రాజమణి జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ టివి.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ జి.దిన తేజ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎస్.ప్రియ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కలిదిండి దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావుకు రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ కార్యనిర్వహణాధికారిగా కలెక్టర్‌చే అవార్డు అందుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

చింతలపూడి : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలపూడి తహశీల్దార్ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ సందర్భంగా వ్యాసరచన, ముగ్గుల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

చింతలపూడిలో టిడిపి కార్యాలయం వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాటూరి వెంకట్రామయ్య జెండా వందనం చేశారు. నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి కోంద్రు దేవాలు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. .

వైసిపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో చింతలపూడి ఎఎంసి ఛైర్మన్ జానకి రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జెండాను ఎగరవేశారు.

ముదినేపల్లి : గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ వద్ద వెంకట్ కుమార్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కె.శ్రీనివాస్, సచివాలయం వద్ద సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఉత్తమ సేవలకు పురస్కారం



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకుంటున్న సమాచార శాఖ ఉద్యోగులు

ఏలూరు : విధుల్లో ఉత్తమ సేవలందించిన సమాచార శాఖ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రశంసా పత్రాలు అందించారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏలూరు కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న డి.సౌర్య ప్రసాద్, ఆఫీస్ సబ్ఆర్డినేట్ ఎం.మల్లేశ్వరిలు ఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతులమీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. డి.సౌర్య ప్రసాద్, ఎం.మల్లేశ్వరిలను కార్యాలయ సిబ్బంది అభినందించారు.

మండవల్లి : మండలంలో గృహ నిర్మాణ శాఖలో ఎఇగా పనిచేస్తున్న వివిఎస్ శేఖర్ ఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈమేరకు జిల్లా కేంద్రమైన ఏలూరులో శుక్రవారం నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిన్ని సేవలను అందించే విధంగా కృషి చేస్తానన్నారు.

పోలవరం : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ చేతులమీదుగా పోలవరం మండలం కొత్తపట్టిసీమ గ్రామ సర్పంచి మైగాపుల విజయదుర్గ శుక్రవారం ఉత్తమ సర్పంచి అవార్డు అందుకున్నారు. వైసిపి సీనియర్ నాయకులు మైగాపుల దుర్గాప్రసాద్, పలువురు అధికారులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఉత్తమ సేవలు అందించినందుకు పోలవరం మండలం హౌసింగ్ ఎఇ రమణారావుకు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీషా చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

ఏలూరు టౌన్: జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా గుడ్ లైఫ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ తోకల రాజేష్ బాబు ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం ఏలూరు పోలీస్ పేరేడే గ్రౌండ్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ స్వచ్ఛంద సేవా సంస్థగా గుడ్ లైఫ్ ఫౌండేషన్ ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించారు.

చింతలపూడి : చింతలపూడి స్పెషల్ బ్రాంచ్ సురేష్ ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏలూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎస్‌పి ప్రశంసా పత్రం అందజేసి, ప్రత్యేకంగా అభినందించారు.. ప్రగడవరం పంచాయతీలో పనిచేస్తున్న భాస్కర్ విద్యుత్ శాఖలో సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు.

ఏలూరు అర్బన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జిల్లా వ్యాప్తంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల వద్ద 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏలూరు ప్రజా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో ఈ సందర్భంగా దాదాపు 30 మంది ఉత్తమ కార్మికులకు అవార్డు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిటిఒ ఆఫీస్ ఇన్‌ఛార్జి పిఒ పి.వేణుగోపాలరావు, అకౌంట్స్ ఆఫీసర్ నరసింహమూర్తి పాల్గొన్నారు.

ముసునూరు : అంకితభావంతో పనిచేసిన ముసునూరు మండలం వేల్పుచర్ల విఆర్ఒ మణింద్ర నూజివీడు కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు పత్రం అందుకున్నారు. అలాగే రమణక్కపేట విఆర్ఒ సిహెచ్.రవికాంత్‌లకు సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న చేతుల మీదుగా సిహెచ్.రవికాంత్ ఉత్తమ అవార్డు అందుకున్నారు.

టి.నరసాపురం : మండల హార్టికల్చర్ అధికారి జి.కల్పతికి జిల్లా ఉత్తమ అవార్డు లభించింది. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వం అందిస్తున్న ఉత్తమ అవార్డుకు మండలం నుంచి కల్పతి ఎంపికయ్యారు. ఆయన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతులు మీదుగా శుక్రవారం జిల్లా ఉత్తమ హార్టికల్చర్ అవార్డు అందుకున్నారు.

హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి


అంగన్వాడీల విజయోత్సవ సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు లింగరాజు



జీలుగుమిల్లిలో ప్రతిజ్ఞ చేస్తూ..

ప్రజాశక్తి - నిడమర్రు

కార్మికుల హక్కులు, చట్టాలు రక్షించుకోవడం కోసం ఐక్య పోరాటాలు అవసరం అని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు తెలిపారు. నిడమర్రు ప్రజాసంఘాల కార్యాలయ ఆవరణలో శుక్రవారం అంగన్వాడీ వర్కర్స్ 42 రోజులు సమ్మె అనంతరం విజయోత్సవ అభినందన సభ నిమ్మల పార్వతి, కోన జయమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా సిఐటియు జెండా ఆవిష్కరణ జరిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన లింగరాజు మాట్లాడుతూ పోరాటాలతోనే ప్రభుత్వం దిగి వచ్చిందని, సమ్మె పోరాటంలో ముందు నిలిచిన అంగన్వాడీ స్టీమ్ లీడర్లను అభినందించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ఉద్యోగ, కార్మిక సంఘాలకు 42 రోజుల ఈ సమ్మె పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం



చింతలపూడిలో..

నాయకులు ఎస్‌కె.మౌలాలి, సిపిఎం నాయకులు గవర సత్యనారాయణ, పి.ప్రేమలత, ఎ.నాగమణి, త్రివేణి, సిహెచ్.కుమారి, సిహెచ్.అరుణ, ఎస్‌కె.రబియా, ధనలక్ష్మి, నాగేశ్వరి మాట్లాడుతూ తమకు అండగా నిలిచిన సిఐటియు నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు.

కొయ్యలగూడెం : 42 రోజులుగా సమ్మె చేసి ఎన్నో అవమానాలను ఎదుర్కొని ఆఖరికి విజయం సాధించామని అంగన్వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షులు శివరత్న కుమారి తెలిపారు. మండల కేంద్రంలో యుటిఎఫ్ కార్యాలయంలో అంగన్వాడీ విజయోత్సవ సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉద్యమ కాలంలో జరిగిన విషయాలపై చర్చించారు. సమ్మె కాలంలో వెంటుండి నడిపించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శుక్లబోయిన రాంబాబును కొనియాడారు. అనంతరం శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ అందరం కలిసి సాధించిన విజయమిది అన్నారు. అనంతరం ఎంఎల్‌సి షేక్ సాబ్జీకి జోహార్ పలుకుతూ సాబ్జీ ఆశాయలను ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత మనపై ఉందన్నారు. ఈ అభినందన సభలో యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షురాలు బివి.రావు, రమేష్, బాలు, సునిత రాయల్, డి.భవాని, ఎ.జ్యోతి పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మోడియం నాగమణి అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లిలోని రైస్‌మిల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అంగన్వాడీల విజయోత్సవ సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముందుగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, ఎంఎల్‌సి సాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 42 రోజులుగా ఎన్నో భయభ్రాంతులకు గురి చేసినా, ఎస్మా ప్రయోగించినా బెదరకుండా అంగన్వాడీలు ఐక్యంగా పోరాడి హామీలు నెరవేర్చుకున్నారని, అంగన్వాడీల సమ్మె చారిత్రకమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, సిఐటియు నాయకులు పిట్టల అర్జున్, సిహెచ్.కొండలరావు, నేలటూరి నిర్మల, అప్పారావు, సరియం రామ్‌మోహన్, సీతారామయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగమణి, అరుణ, జ్యోతి, ఎస్తేరు, సరళ పాల్గొన్నారు.



నిడమర్రులో విజయోత్సవ సభ

చింతలపూడి : 42 రోజుల సమ్మెలో సాధించిన విజయాలకు గుర్తుగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీలు పెద్ద ఎత్తున విజయోత్సవ సభ జరుపుకున్నారు. సమ్మె ఉద్యమంలో ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ విజయోత్సవ సభ రుణపడి ఉంటుందని ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు పి.సరోజిని, టి.మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ ఐక్యమత్య పోరాటమే వారిని విజయ పథం వైపు నడిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా ఛైర్మన్ ఎ.అప్పారావు, మెప్మా ఆర్‌పి నాయకురాలు ఎ.ఝాన్సీ మాట్లాడారు.



కొయ్యలగూడెంలో..

ఇంటిపేరు మార్పు ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండలం అత్తిలి గ్రామానికి చెందిన కొరిపల్లి సుశీల అనే నేను పిన్నమనేని కరుణ్ కుమార్ యొక్క తల్లిని. నా భర్త పిన్నమనేని దొరబాబు చనిపోయిన యెడల నేను మళ్ళీ రెండవ వివాహం చేసుకోవడం జరిగినది. కావున నా యొక్క ఇంటి పేరు పిన్నమనేని సుశీల నుండి కొరిపల్లి సుశీలగా మారడం అయ్యినది. కావున నేను తెలియజేయనది ఏమనగా పిన్నమనేని సుశీల, కొరిపల్లి సుశీల ఒక్కరే అని తెలియజేస్తూ ఇది పిన్నమనేని కరుణ్ కుమార్ పాస్ పోర్టు నిమిత్తం పత్రికాముఖంగా తెలియజేయడమైనది.

K.Suseela Phone: 9491063406,
Aadhar No:- 2806 3607 0486
Adress:-Koripalli Suseela W/o Koripalli Veera Venkata Satyanarayan H.No. 5-13/3, Ward No:- 5,Near Big Bridge,Attili-534134, Attili Mandalam, West Godavari District